


EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
శుక్రవారం
22 నవంబర్ 2024
పేజీలు: 02


## డిసెంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా
# ఆటోల బంద్

తమ డిమాండ్ల సాధనకు డిసెంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్‌తో పాటు హైదరాబాద్‌లో లక్ష మందితో భారీ ర్యాలీ, సభ నిర్వహిస్తామని రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్ జేఏసీ ప్రకటించింది. హైదరాబాద్‌లో 20వేల కొత్త ఆటోలకు పర్మిట్ ఇవ్వాలని, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ చెల్లించి, యాక్సిడెంట్ బీమాను రూ.10లక్షలకు పెంచాలని డిమాండ్ చేసింది. ఒక్కో ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ.12వేల ఆర్థిక సాయం పథకాన్ని వెంటనే అమలు చేయాలని పేర్కొంది.

# మెకానిక్ రాకీ రివ్యూ




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా మీనాక్షి చౌదరి అలాగే శ్రద్ధా శ్రీనాథ్ లు ఫీమేల్ లీడ్ లో దర్శకుడు రవితేజ ముళ్ళపూడి తెరకెక్కించిన చిత్రం ''మెకానిక్ రాకీ'' కూడా ఒకటి. మరి ఈ చిత్రం ఎలా ఉందో రివ్యూలో చూద్దాం. ఇక కథలోకి వస్తే రాకీ(విశ్వక్ సేన్) తన తండ్రి(నరేష్) పెట్టిన మెకానిక్ గ్యారేజ్ లోనే వర్క్ చేసుకునే మాస్ కుర్రాడు కాగా తాను ఊహించని రీతిలో తన లైఫ్ లో జరిగిన ట్రాజడీ మూలాన చాలా ఇబ్బందులు పడతాడు. ఓ పక్క రంకిరెడ్డి(సునీల్) వల్ల వచ్చిన సమస్య ఏంటి? ఇది కాకుండా తాను ఎదుర్కొన్న మరో సమస్య ఏంటి? ఈ క్రమంలో ప్రియా(మీనాక్షి చౌదరి) అలాగే మాయా(శ్రద్ధా శ్రీనాథ్) ల పాత్రలు ఏంటి? రాకీ ఎలా తన సమస్యలు సాల్వ్ చేసుకున్నాడు అనేవి తెలియాలి అంటే ఈ చిత్రాన్ని వెండితెరపై చూడాల్సిందే. ఈ చిత్రంలో విషయంలో మేకర్స్ చాలా విషయాన్ని ముందే రివీల్ చేయకుండా చేసిన పని థియేటర్స్ లో ఆడియెన్స్ ని థ్రిల్ చేస్తుంది అని చెప్పాలి. టీజర్, ట్రైలర్ లని చాలా సాదా సీదా మాస్ డ్రామాగా కట్ చేశారు కానీ వాటిని చూసి తక్కువ అంచనాలు పెట్టుకునేవారిని ఈ చిత్రం ఇంప్రెస్ చేస్తుందనడంలో డౌట్ లేదు. దీనితో విశ్వక్ మరోసారి తన స్క్రిప్ట్ సెలక్షన్ లో సాలిడ్ గా ఉంటాడు అని మరోసారి ప్రూవ్ అయ్యిందని చెప్పాలి. ఇక సినిమాలో అయితే సెకండాఫ్ మొత్తం సాలిడ్ హైలైట్ అని చెప్పాలి. క్రేజీ ట్విస్ట్ లు టర్న్ లతో మంచి కామెడీతో ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లేతో వెళుతుంది. అలాగే విశ్వక్ సేన్ మరోసారి తన మార్క్ మాస్ షేడ్ తో దుమ్ము లేపాడని చెప్పాలి. మంచి ఎమోషన్స్ తో పాటుగా పలు సీన్స్, వేరియేషన్స్ ని చూపించి తన ఫ్యాన్స్ కి మాస్ ఆడియెన్స్ కి మంచి అడ్రినలిన్ రష్ ఇస్తాడు అని చెప్పాలి. అలాగే 35 ఫేమ్ నటుడు విశ్వదేవ్ రాచకొండ మంచి రోల్ ని ఈ సినిమాలో చేసాడు. అలాగే వీటితో పాటుగా సినిమాలో కనిపించే సోషల్ మెసేజ్, దానికి అనుగుణంగా అల్లుకున్న కథనం సినిమాలో మెప్పిస్తాయని చెప్పాలి. అలాగే వారితో పాటుగా హర్షవర్ధన్, వైవా హర్ష తదితరులు తమ పాత్రల్లో మెప్పిస్తారు. ఈ సినిమాలో సాలిడ్ లైన్ ఉన్నప్పటికీ దీనిని కొన్ని అనవసర సన్నివేశాలు పాటలతో ల్యాగ్ చేసారని చెప్పాలి. నిజానికి ఈ సినిమాలో అన్ని పాటలు అవసరమే లేదని చెప్పాలి. ఇంకా ఫస్టాఫ్ అయితే చాలా పేలవంగా అనిపిస్తుంది. ఇంకా కథనం కూడా దాదాపు గెస్ చేసే విధంగా కూడా అనిపిస్తుంది. అక్కడక్కడా ఒకటీ రెండు సన్నివేశాలు అయితే ఆడియెన్స్ ముందే ఊహించగలిగేలా అనిపిస్తాయి. మెయిన్ గా కొన్ని సీన్స్ ని పాటలు తీసేసి క్రిస్ప్ గా గాని సినిమాని కట్ చేసి ఉంటే మరింత థ్రిల్ చేసి ఉండొచ్చు. ఈ చిత్రంలో నిర్మాణ విలువలు బాగున్నాయి. సినిమా సెటప్ అంతా నీట్ గా ఉంది. అలాగే జేక్స్ బిజోయ్ సాంగ్స్, బ్యాక్గ్రౌండ్ స్కోర్ లు బాగున్నాయి. అలాగే మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ బాగుంది. కొన్ని షాట్స్ లో మంచి ఫ్రేమ్స్ ని తాను చూపించాడు. ఇక దర్శకుడు రవితేజ ముళ్ళపూడి విషయానికి వస్తే తాను ఈ చిత్రానికి మంచి వర్క్ అందించారు అని చెప్పాలి. మెయిన్ గా సెకండాఫ్ ని డీల్ చేసిన విధానం ఇంప్రెస్ చేస్తుంది. ఇక మొత్తంగా చూసినట్టు అయితే ఈ ''మెకానిక్ రాకీ'' లో మంచి థ్రిల్ ఎలిమెంట్స్ ఉన్నాయి.




# జీబ్రా రివ్యూ

సత్యదేవ్ నటించిన లేటెస్ట్ మూవీ 'జీబ్రా'. ఈ సినిమాను దర్శకుడు ఈశ్వర్ కార్తీక్ మనీ క్రైమ్ థ్రిల్లర్ చిత్రంగా తెరకెక్కించాడు. ఈ సినిమాలో కన్నడ నటుడు డాలీ ధనంజయ కూడా మరో లీడ్ రోల్‌లో నటించాడు. కాగా ఈ చిత్రం ఈ రోజు విడుదల అయింది. మరి ప్రేక్షకులను ఈ చిత్రం ఏ మేరకు మెప్పించిందో రివ్యూలోకి వెళ్లి తెలుసుకుందాం !

సూర్య (సత్యదేవ్) ఒక బ్యాంక్ ఎంప్లాయ్. మరో బ్యాంక్ ఎంప్లాయ్ స్వాతి (ప్రియా భవానీ శంకర్)తో ప్రేమలో ఉంటాడు. ఐదేళ్ల నుంచి ప్రేమించుకుంటున్నా ఇంట్లో చెప్పడానికి మాత్రం సూర్యకి ధైర్యం సరిపోదు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల మధ్య స్వాతి ఓ సమస్యలో ఇరుక్కుంటుంది. ఆమెను సేవ్ చేయడానికి సూర్య చేసిన ఓ పని కారణంగా అతిపెద్ద సమస్యలో చిక్కుకుంటాడు. నాలుగు రోజుల్లో ఐదు కోట్లు ఆదికి (డాలీ ధనంజయ) ఇవ్వాల్సిన పరిస్థితి వస్తోంది. ఓ సాధారణ బ్యాంక్ ఎంప్లాయ్ అయిన సూర్య, అంత పెద్ద ఎమౌంట్ ను ఎలా తీసుకువచ్చాడు ?, ఆ ఐదు కోట్లు కోసం సూర్య ఏం చేశాడు ?, ఈ మధ్యలో అతని జీవితంలో జరిగిన సంఘటనలు ఏమిటి ?, ఈ మొత్తం కథలో చివరకు జరిగిన కథ ఏమిటి ? అనేది మిగిలిన కథ.

ఈ సినిమాలో మెయిన్ పాయింట్ బాగుంది. ఓపెనింగ్ నుంచి సూర్య (సత్యదేవ్) క్యారెక్టర్ ను ఎస్టాబ్లిష్ చేసిన విధానం బాగుంది. ముఖ్యంగా సత్యదేవ్, అతని పాత్ర చుట్టూ నడిచే మనీ రిలేటెడ్ సన్నివేశాలు మరియు కొన్ని కామెడీ సీన్స్ సినిమాకి ప్లస్ అయ్యాయి. నాలుగు రోజుల్లో ఐదు కోట్లు సంపాదించే ట్రాక్, ఈ క్రమంలో పాత్రల మధ్య అనుకోకుండా జరిగే డ్రామా.. ఇక సత్యదేవ్ — డాలీ ధనంజయ పాత్రలను లింక్ చేస్తూ దర్శకుడు రాసుకున్న సీన్స్ బాగున్నాయి. కమెడియన్ సత్య డైలాగ్స్, ఆయన హావభావాలు బాగానే నవ్వు తెప్పించాయి. అమృత అయ్యంగార్ తో పాటు ఇతర కీలక పాత్రల్లో నటించిన మిగిలిన నటీనటులు కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు.ఈశ్వర్ కార్తీక్ తీసుకున్న కథాంశం, మరియు సత్యదేవ్ — డాలీ ధనుంజయ పాత్రలు బాగున్నప్పటికీ.. కథనం మాత్రం కొన్ని చోట్ల స్లోగా సాగుతుంది. పైగా కీలక సన్నివేశాలు కూడా లాజికల్ గా కనెక్ట్ కావు. ముఖ్యంగా హీరో పాత్రతో పాటు విలన్ అండ్ హీరోయిన్ పాత్రలను కూడా ఇంకా బలంగా రాసుకోవాల్సింది. అలాగే, ఎవరికో పడాల్సిన డబ్బులు ఇంకెవరి ఖాతాలోనో పడితే.. ? ఈ కోణంలో నడిచే డ్రామా కూడా ఇంకా ఎఫెక్టివ్ గా రాసుకోవాల్సింది.నిజానికి ఓ సాధారణ ఉద్యోగి కేవలం నాలుగు రోజుల్లో ఐదు కోట్లు సంపాదించాల్సిన పరిస్థితి వస్తే.. అతని మనస్తత్వం ఎలా ఉంటుంది ?, అతని ప్రవర్తన ఎలా మారిపోతుంది ? వంటి అంశాలను ఇంకా ఎఫెక్టివ్ గా చూపించి ఉండి ఉంటే బాగుండేది. ఓవరాల్ గా దర్శకుడు ఈశ్వర్ కార్తీక్ స్క్రిప్ట్ లో ఉన్న కంటెంట్ ను స్క్రీన్ మీద బాగా ఎలివేట్ చేసినా.. సినిమాలో కొన్ని రొటీన్ సీన్స్ ను ఎంటర్ టైన్ గా మలచలేకపోయారు.'జీబ్రా' అంటూ వచ్చిన ఈ మనీ క్రైమ్ థ్రిల్లర్ లో_ _ _ మెయిన్ థీమ్, ప్రధాన పాత్రల మధ్య డ్రామా, కొన్ని ఫన్ ఎలిమెంట్స్ చాలా బాగున్నాయి. అలాగే, సత్యదేవ్ తో పాటు మిగిలిన నటీనటుల నటన మరియు కొన్ని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఆకట్టుకున్నాయి. ఐతే, కొన్ని చోట్ల స్క్రీన్ ప్లే ఆసక్తికరంగా సాగకపోవడం, సెకండాఫ్ లో కొన్ని బోరింగ్ సీన్స్ వంటి అంశాలు సినిమాకి మైనస్ అయ్యాయి. ఓవరాల్ గా ఈ సినిమాలో మనీ చుట్టూ తిరిగే క్రైమ్ అండ్ సస్పెన్స్ డ్రామా ఆకట్టుకున్నాయి.

## ప్రభాస్‌తో రిలేషన్‌పై
# షర్మిల సంచలన వ్యాఖ్యలు



ప్రముఖ సినీహీరో ప్రభాస్‌తో రిలేషన్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తన సైతాన్ సైన్యంతో ప్రభాస్‌తో తనకు సంబంధం ఉన్నట్లు ప్రచారం చేయించారని ఆరోపించారు. ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో జగన్ మోహన్ రెడ్డి , ఆదానీలపై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో ప్రచారం చేశారు..

''నా మీద బాలకృష్ణ ఇంటి నుంచి తప్పుడు ప్రచారం జరిగిందని జగన్ ఒక్క ఎంటర్‌టైన్‌మెంట్ వీడియో చూయించారు. మీకు ఇలా జరిగిందని తెలిసి ఉంటే మీరు ఐదేళ్లు సీఎంగా ఉన్నారు. అప్పుడు గాడిదలు కాశారా. విచారణ ఎందుకు చేయలేదు. ప్రభాస్‌కు నాకు సంబంధం ఉందని వైసీపీ సోషల్ మీడియా ప్రచారం చేయలేదా. మా పిల్లల మీద ఒట్టేసి చెబుతున్న ప్రభాస్ ఎవరో నాకు తెలియదు. ఆయన్ని నేను ఎప్పుడూ చూడలేదు. జగన్ ఈ ప్రచారం చేయించారు. నా వీడియో చూయించి జగన్ సానుభూతి పొందాలని చూశారు. జగన్ ఆయన స్వార్థం కోసం అమ్మపై కేసు పెడతారు ...నాన్న పేరు సీబీఐ చార్జి షీట్‌లో పెడతారు.. తనపై దుష్ప్రచారం చేయిస్తారు'' అని వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ మోదీకి దత్త పుత్రుడు

''అదానీతో జగన్‌కు కొన్ని కీలక విషయాల్లో డిస్కస్ జరిగింది. జగన్ మోదీకి దత్త పుత్రుడు. ఆయన మీద విచారణ చేయిస్తారా. అదానీపై జేపీసీ వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదానీనీ బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి. ఒక సహచరిగా రేవంత్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను.. అదానీతో బిజినెస్ చేయొద్దు. నేను జగన్మోహన్ రెడ్డినీ ఎత్తి చూపకపోతే నా ఆస్తి నాకు ఇస్తానని అంటున్నారు. కానీ నేను మాట్లాడకుండా ఉండలేను. నేను కాంగ్రెస్ పార్టీ చీఫ్ ... ఇలాంటివి నేను మాట్లాడకుంటే ఎలా'' అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు.

# భారత్ ఆగ్రహంతో వెనక్కి తగ్గిన కెనడా



ఖలిస్థానీ తీవ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటన నేపథ్యంలో భారత్ — కెనడా దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ విషయంలో భారత్‌పై కెనడా ప్రభుత్వం తన అక్కసును వెల్లగక్కుతోంది. నిత్యం భారత ప్రధాని, భారత అధికారులపై ఏదో ఒక ఆరోపణ చేస్తూనే ఉంది. ఈ ఉద్రిక్తతల వేళ కెనడా మీడియాలో వచ్చిన ఓ కథనం ఇప్పుడు సంచలనంగా మారింది. నిజ్జర్ హత్య వెనుక భారత ప్రధాని మోదీతోపాటు పలువురు ప్రముఖుల హస్తం ఉన్నదని కెనడాకు చెందిన భద్రతా సంస్థలు ఆరోపించాయని ఆ దేశ దినపత్రిక 'ది గ్లోబ్ అండ్ మెయిల్' ఒక వార్తా కథనాన్ని ప్రచురించింది. ఇప్పటికే భారత్, కెనడా మధ్య దౌత్య సంబంధాలు అంతంత మాత్రం ఉండగా, ఈ వార్తా కథనం దానికి మరింత ఆజ్యం పోసినట్లైంది. ఈ కథనాలపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఆ వార్తాకథనం హాస్యాస్పదం అంటూ తోసిపుచ్చింది. భారత్ ఆగ్రహంతో తాజాగా కెనడా వెనక్కి తగ్గింది. న్యూఢిల్లీ ఆగ్రహంతో దిగొచ్చిన కెనడా ప్రభుత్వం.. మీడియాలో వచ్చిన కథనాలను కొట్టిపారేసింది. నిజ్జర్ హత్య కేసు కుట్రలో ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేర్లను తాము ఎన్నడూ ప్రస్తావించలేదని పేర్కొంది. వార్తాపత్రికలో వచ్చిన కథనాలు అవాస్తవమేనంటూ తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ కేసులో భారతీయ అధికారులను నేరుగా దోషులుగా చూపే ఎలాంటి ఆధారాలు తమ వద్ద లేవని ఒట్టావా స్పష్టం చేసింది. దీనికి భిన్నంగా ఎలాంటి కథనాలు ప్రచురితమైన అవన్నీ ఊహాజనితం, అవాస్తవమేనని ట్రూడో సర్కార్ తమ ప్రకటనలో వెల్లడించింది.



## భారీ ఎన్‌కౌంటర్.. పది మంది
# మావోలు హతం

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. దక్షిణ సుక్మాలోని భెజ్జీ ప్రాంతం కుంటా పోలీస్ స్టేషన్ పరిధిలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, మావోయిస్టుల మధ్య శుక్రవారం ఉదయం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి.ఈ ఎదురుకాల్పుల్లో 10 మంది మావోలు హతమయ్యారు. ఇక్కడ ఉదయం నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో మావోల కోసం వేట కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఎన్‌కౌంటర్ జరిగినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ ధృవీకరించారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి మూడు ఆటోమేటిక్ తుపాకులతో పాటు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.




## అదానీ గ్రూప్‌తో విద్యుత్ ఒప్పందం..
# క్లారిటీ ఇచ్చిన వైఎస్సార్ సీపీ!

విద్యుత్ కొనుగోలుకు వివిధ రాష్ట్రాలకు అదానీ లంచాలు ఇచ్చారని అమెరికా ఫెడరల్ కోర్టు ఆరోపణలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ఈమేరకు అదానీ గ్రూపుతో గత ప్రభుత్వ ఒప్పందాలపై వైసీపీ ప్రకటన విడుదల చేసింది. ఆదానీతో గత ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థతోనే విద్యుత్ కొనుగోళ్లలో ఒప్పందం చేసుకున్నామని అన్నారు. రూ.2.49లకే విద్యుత్ కొనుగోలు చేశామని, దానివల్ల ఏటా రూ.3700 కోట్ల ఖజానాపై భారం తగ్గుతుందని తెలిపింది.అదానీ సంస్థతో ఎటువంటి విద్యుత్ ఒప్పందాలు చేసుకోలేదని స్పష్టం చేసింది. అమెరికా ఫెడరల్ కోర్టు చేసిన వ్యాఖ్యలపై గత ఆరోపణలు మొత్తం ఊహాజనిత ఆరోపణలేనని, ఎస్ఈసీఐతో ఒప్పందం కుదుర్చుకుని విద్యుత్ కొనుగోలు చేస్తే లంచాలు ఇచ్చారని ఎలా ఆరోపిస్తారని వైసీపీ ప్రశ్నించింది.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4 PM

# 150 పరుగులకే చేతులెత్తేసిన టీమిండియా

ఆస్ట్రేలియాలోని పెర్త్ వేదికగా మొదలైన మొదటి టెస్టులో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ల ధాటికి టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ పరుగులకే కుప్పకూలింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 150 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆస్ట్రేలియా తరఫున జోష్ హేజిల్‌వుడ్ గరిష్టంగా నాలుగు వికెట్లు పడగొట్టాడు. దీంతో పాటు మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్ చెరో రెండు వికెట్లు తీశారు. మిచెల్ మార్ష్ రెండు వికెట్లు తీశాడు. భారత్ తరఫున అరంగేట్రం చేసిన ఆటగాడు నితీష్ కుమార్ రెడ్డి అత్యధికంగా 41 పరుగులు చేయడం విశేషం.


విరాట్ కోహ్లీ కూడా..

తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమ్ఇండియాకు యశస్వి జైస్వాల్ ఖాతా తెరవలేకపోయాడు. అతడిని మిచెల్ స్టార్క్ అవుట్ చేశాడు. దీని తర్వాత మూడో స్థానంలో వచ్చిన దేవదత్ పడిక్కల్ కూడా సున్నాపై పెవిలియన్‌కు చేరుకున్నాడు. నాలుగో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన విరాట్ కోహ్లీ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. ఐదు పరుగులు చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. జోష్ హేజిల్‌వుడ్ విరాట్‌ను ఉస్మాన్ ఖవాజా క్యాచ్ అవుట్ చేశాడు.

నితీష్ కుమార్ రెడ్డి

కెప్టెన్ రోహిత్ శర్మ గైర్హాజరీలో ఇన్నింగ్స్‌ను ప్రారంభించేందుకు వచ్చిన కేఎల్ రాహుల్ 74 బంతుల్లో 3 ఫోర్ల సాయంతో 26 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత ధ్రువ్ జురెల్ 11 పరుగులు, వాషింగ్టన్ సుందర్ నాలుగు పరుగులు చేసి అవుటయ్యారు. 73 పరుగులకే 6 వికెట్లు పతనమైన తర్వాత రిషబ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డిలు ఇన్నింగ్స్ ను చేజిక్కించుకున్నారు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 78 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 37 పరుగులు చేసి పంత్ ఔటయ్యాడు. యువకుడు నితీష్ కుమార్ రెడ్డి ఒకవైపు గట్టిగా నిలబడ్డాడు. కానీ ఎవరూ మద్దతు ఇవ్వలేకపోయారు.




## కేఎల్ రాహుల్ వివాదాస్పద ఔట్

ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో.. కేఎల్ రాహుల్ ఔటైన తీరుపై వివాదం చెలరేగుతున్నది. ఆన్‌ఫీల్డ్ అంపైర్ నాటౌట్ ఇచ్చినా.. డీఆర్ఎస్ విధానం రాహుల్‌కు కలిసి రాలేదు. ఏమీ చేయలేని స్థితిలో.. బలవంతంగా ఫీల్డ్ నుంచి రాహుల్ వెళ్లిపోయాడు. ఫస్ట్ సెషన్‌లో మెరుగ్గా బ్యాటింగ్ చేస్తున్న రాహుల్.. 26 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద నిష్క్రమించాడు. అప్పటికే జైస్వాల్, పడిక్కల్, కోహ్లీలు పెవిలియన్ చేరుకున్నారు. రాహుల్ స్థిరపడుతున్నాడనుకున్న సమయంలో.. అనూహ్య రీతిలో థార్డ్ అంపైర్ ఔట్ ఇచ్చేశాడు.మిచ్చెల్ స్టార్క్ బౌలింగ్‌లో.. ఎడ్జ్ తీసుకున్న బంతిని కీపర్ పట్టేశాడు. కీపర్ అలెక్స్ కేరీ ఆ క్యాచ్ అందుకున్నాడు. కానీ ఆన్ ఫీల్డ్ అంపైర్ ఔట్ ఇవ్వలేదు. ఆ సమయంలో ఆస్ట్రేలియా డీఆర్ఎస్ తీసుకున్నది. బ్యాట్, బాల్ మధ్య గ్యాప్ స్పష్టంగా కనిపించింది. కానీ ఆ తర్వాత క్షణం.. స్నికో మీటర్‌లో స్పైక్ కనిపించింది. దీంతో థార్డ్ అంపైర్ ఔట్‌గా డిక్లేర్ చేశాడు. వాస్తవానికి బంతి ప్యాడ్‌కు తగిలింది.పెవిలియన్‌కు వెనుదిరుగుతున్న రాహుల్.. థార్డ్ అంపైర్ నిర్ణయం పట్ల అసహనాన్ని వ్యక్తం చేశాడు. ఆన్ ఫీల్డ్ అంపైర్‌తో తన వివాదం గురించి చర్చించాడు. బ్యాట్, బాల్ మధ్య గ్యాప్ ఉన్నట్లు బ్యాటర్ చెప్పినా.. థార్డ్ అంపైర్ ఆ విషయాన్ని పట్టించుకోలేదు.




### డిసెంబర్‌లో 17 రోజులు

# బ్యాంకులు బంద్

నవంబర్ తర్వాత ఇప్పుడు డిసెంబర్ నెల మరికొన్ని రోజుల్లో మొదలు కానుంది. ప్రతి నెలలాగే ఈసారి కూడా బ్యాంకులకు సెలవులు వచ్చాయి. ఈ చివరి నెలలో పండుగలకు సంబంధం లేకపోయినా, చాలా ప్రత్యేకమైన రోజులు ఉన్నాయి. దీంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం డిసెంబరు నెలలో వివిధ రాష్ట్రాల్లో 17 రోజుల పాటు బ్యాంకులు బంద్ కానున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మీకు బ్యాంకుకు సంబంధించిన ఏదైనా ముఖ్యమైన పని ఉంటే, సకాలంలో పూర్తి చేసుకోండి. లేకుంటే మీరు సమస్యలను ఎదుర్కోవచ్చు. ఈ సెలవులు ఏకరీతిగా లేనప్పటికీ, అవి వివిధ రకాలుగా నిర్ణయించబడ్డాయి.

డిసెంబరు 2024లో బ్యాంకు సెలవుల జాబితా

డిసెంబర్ 1న ఆదివారం – (ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం) దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

డిసెంబర్ 3న మంగళవారం – (సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ డే) గోవాలో బ్యాంకులకు హాలిడే

డిసెంబర్ 8న ఆదివారం – వారాంతపు సెలవు

డిసెంబర్ 10న మంగళవారం – (మానవ హక్కుల దినోత్సవం) దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులకు సెలవు

డిసెంబర్ 11న బుధవారం – (UNICEF పుట్టినరోజు) అన్ని బ్యాంకులకు సెలవు

డిసెంబర్ 14న శనివారం – అన్ని బ్యాంకులకు సెలవు

డిసెంబర్ 15న ఆదివారం – వారపు సెలవు

డిసెంబర్ 18న బుధవారం – (గురు ఘాసిదాస్ జయంతి) చండీగఢ్‌లో బ్యాంకులకు హాలిడే

డిసెంబర్ 19న గురువారం – (గోవా విమోచన దినోత్సవం) గోవాలో బ్యాంకులు బంద్

డిసెంబర్ 22న ఆదివారం – వారపు సెలవు

డిసెంబర్ 24న మంగళవారం – (గురు తేగ్ బహదూర్ బలిదానం రోజు, క్రిస్మస్ ఈవ్) మిజోరం, మేఘాలయ, పంజాబ్, చండీగఢ్‌లలో బ్యాంకులు బంద్

డిసెంబర్ 25న బుధవారం – (క్రిస్మస్) అన్ని బ్యాంకులకు సెలవు

డిసెంబర్ 26న గురువారం – (బాక్సింగ్ డే, క్వాంజా) అన్ని బ్యాంకులకు సెలవు

డిసెంబర్ 28న శనివారం – నాల్గో శనివారం, అన్ని బ్యాంకులకు సెలవు

డిసెంబర్ 29న ఆదివారం – వారపు సెలవు

డిసెంబర్ 30న సోమవారం – (తము లోసార్ సందర్భంగా) సిక్కింలో బ్యాంకులకు హాలిడే

డిసెంబర్ 31న మంగళవారం — (నూతన సంవత్సర వేడుక) మిజోరంలో బ్యాంకులు బంద్

### అదానీ వ్యవహారంపై

# స్పందించిన అమెరికా

ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు నమోదు కావడం అటు రాజకీయ రంగంతోపాటు ఇటు వ్యాపార రంగంలోనూ తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. భారత్‌లో సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్.. వివిధ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు 265 మిలియన్ డాలర్లు (రూ. 2,238 కోట్లు) లంచంగా ఇవ్వజూపినట్టు న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. ఇదే విషయమై ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారానికి సంబంధించి గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు, అదానీ గ్రీన్ ఎనర్జీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సాగర్ అదానీతో పాటు మరో ఆరుగురిపై కేసులు నమోదవ్వడమే గాకుండా యూఎస్ కోర్టు అరెస్టు వారెంట్ కూడా జారీ చేసింది.

అసలేం జరిగింది?

ప్రపంచ దేశాలు పునరుత్పాదక శక్తి రంగంవైపు అడుగులు వేస్తున్న క్రమంలో సౌర విద్యుత్తు రంగంలో పెద్దయెత్తున పెట్టుబడులు పెట్టాలని అదానీ గ్రూప్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా భారత్‌లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో ఎలాంటి పోటీ లేకుండా కాంట్రాక్ట్ టెండర్లను దక్కించుకొనేందుకు ఏపీ, ఒడిశా,



తమిళనాడు, జమ్ముకశ్మీర్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు అదానీ గ్రూప్ ప్రతినిధులు రూ. 2,238 కోట్ల మేర లంచాలు ఆఫర్ చేసినట్టు అమెరికా ఎఫ్‌బీఐ తన ఆరోపణల్లో వెల్లడించింది. తద్వారా వచ్చే 20 ఏండ్లలో కనిష్ఠంగా 2 బిలియన్ డాలర్లు లబ్ధి పొందేందుకు అదానీ గ్రూప్ ప్రణాళిక సిద్ధం చేసినట్టు ఆరోపించింది.

## మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం: కేటీఆర్

రాష్ట్రంలోని ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలసత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ నీలి మేఘాల్లో విహరిస్తుంటే, గురుకులాల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయని విమర్శించారు. పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం చేస్తుంటే.. మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం అంటూ మండిపడ్డారు. పురుగుల అన్నం తిని అంబులెన్సుల్లో విద్యార్థులు దవాఖానల పాలవుతుండగా, పంచభక్ష పరమాన్నాలు తిని హెలికాప్టర్లలో రేవంత్, మంత్రుల షికార్లు చేస్తున్నారని ఫైరయ్యారు. మూసీలో లక్షల కోట్లు కుమ్మరిస్తున్న ముఖ్యమంత్రి.. విద్యార్థి కడుపుకు నాణ్యమైన బుక్కెడు బువ్వ కోసం ఖర్చుపెట్టవా అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.





### బికినీలో భోజ్‌పురి

# నటి నమ్రత

నమ్రత మల్లా భోజ్‌పురి నటి. నమ్రత ప్రతిరోజూ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఫోటోలు మరియు వీడియోలను పోస్ట్ చేస్తూనే ఉంటుంది. నమ్రత చాలా ఆకర్షణీయమైన నటీమణులలో ఒకరు.అభిమానులు నమ్రతను ప్రేమిస్తారు. నటి ఇటీవల చిత్రాలను పంచుకుంది. ఈ చిత్రాలలో, నమ్రత బికినీలో కనిపించింది. నమ్రత యొక్క ఈ చిత్రాలు సోషల్ మీడియాలో చాలా సందడి చేస్తున్నాయి.భోజ్‌పురి నటి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను అప్‌డేట్ చేస్తున్నప్పుడు ఈ చిత్రాలను షేర్ చేసింది. నమ్రతకు కూడా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది.